**Bible Stories for Children to Read and Color**

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

## 12-యేసు రోగిని బాగు చేయుట

(JESUS HEALS THE SICK MAN)



సమర్పించినవారు


(JESUS HEALS THE SICK MAN)

## *12-యేసు రోగియైన మనుష్యుని బాగు చేయుట* (JESUS HEALS THE SICK MAN)

*లూకా 5:17-26*

ఒక దినమున యేసు ఒక ఇంటిలో వాక్యమును బోధించుచుండెను. ఆ ఇంటిలో అనేకమంది కూడి యున్నందున ఎవరునూ లోపలకు ప్రవేశించుటకు వీలులేకుండెను. ఇంటిలో ప్రవేశించుటకు స్థలములేనందువలన కొంతమంది వెలుపలనే నిలువబడి యుండిరి. ఆసమయములో కొంతమంది ప్రజలు రోగియైన తమ స్నేహితుడిని మంచముతో సహా యేసునొద్దకు మోసికొని వచ్చిరి. ద్వారముద్వారా ఆ ఇంటిలో ప్రవేశించుటకు వీలులేనందున మెట్లమీదుగా ఇంటి పైకప్పు మీదికి ఎక్కిరి. అఇంటి పైకప్పు మీది కొన్ని పెంకులు విప్పి దానిద్వారా రోగియైన తమ స్నేహితుడిని యేసు ముందుకు దింపినారు. యేసు ఆ రోగియైన మనుష్యుని చూచి, నీ పాపములు క్షమించబడినవని చెప్పెను. తరువాత "నీవు లేచి నీ పరుపెత్తుకొని ఇంటికి వెళ్ళుము" అని యేసు చెప్పెను. వెంటనే ఆ రోగియైన మనుష్యుడు తన పరుపు మీదినుండి దిగి నడువసాగెను.

యేసును నమ్మని కొంతమంది ప్రజలు ఆ ఇంటిలో ఉండిరి. యేసు పాపములను క్షమించుటకు అర్హుడు కాడని, దేవుడు మాత్రమే దానిని చేయగలడనిరి. ఈ వ్యాధిగ్రస్తుని బాగుచేయుట ద్వారా యేసు తానే పరిపూర్ణమైన దేవుడని ఋజువుచేసెను. దీని ద్వారా పాపములను క్షమించుట మాత్రమే దేవుని పనికాదని, రోగులను బాగుచేయుట కూడా దేవుని పని అని ఆ ప్రజలకు యేసు గుర్తుచేసెను.

రోగులను స్వస్థపరచు గొప్ప వైద్యునిగాను మరియు లోకములోని పాపులను రక్షించుటకుగాను యేసు ఈ లోకములోనికి వచ్చెను.

ప్రార్థన

ప్రియమైన యేసు, మేము జబ్బుపడిన సమయములనందు నీ స్వస్థతను మాకు దయచేయుము. మేమేదైనా తప్పులుచేసిన మమ్ములను క్షమించమని అడుగుచున్నాము. నీవు మాకొరకు చనిపోవుటద్వారా నీవు మమ్ములను ప్రేమించుచున్నావని తెలుసుకొనుచున్నాము. ఆమెన్.

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

మత్తయి 9:12-13 యేసు చెప్పెను - "రోగులకేకాని ఆరోగ్యముగలవారికి వైద్యుడు అక్కరలేదు గదా! నేను పాపులను పిలువవచ్చితినిగాని నీతిమంతులను పిలువరాలేదు."

# వానపాము



ప్రాకు పురుగులలో వానపాము ఎంతో ఉపయోగకరమైనవి. ఇవి చనిపోయినవాటిని తిని నేలను సారవంతముచేయుటలో ఎంతో సహాయపడుచున్నవి.

బైబిల్ గ్రంథములో రోగమును మరియు చనిపోవువారిని పోలికగా ఈ పురుగు చెప్పబడినది. దీనికి కారణమేమనగా మానవ శరీరములో ప్రవేశించిన కొన్ని పురుగులు రోగములు కలిగించుచు లోపలి అవయవములను తినివేయుచు వారు చనిపోయేంతవరకు బాధించుచున్నవి.

# లూకా 5:20-25

[20]ఆయన వాళ్ళ విశ్వాసం
చూసి, “మిత్రమా, నీ పాపాలు క్షమించాను!” అని
అన్నాడు.
[21]పరిసయ్యులు, శాస్త్రులు మనస్సులో, “భక్తి హీను
నిగా మాట్లాడుతున్నాడే? వీడెవడు? దేవుడు తప్ప
యితరులెవరు పాపాలు క్షమించగలరు?” అని అను
కున్నారు.
[22]వాళ్ళేమనుకుంటున్నారో యేసుకు తెలిసి
పోయింది. ఆయన, “మీరు మీ మనస్సులో అలా
ఎందుకాలోచిస్తున్నారు? [23]‘నీ పాపాలు క్షమించాను’
అని అనటం తేలికా? లేదా ‘లేచి నడు’ అని అనటం
తేలికా? [24]కాని మనుష్యకుమారునికి ఈ భూమ్మీద
పాపాలు క్షమించటానికి అధికారముందని మీరు గ్రహిం
చాలి” అని అంటూ ఆ పక్షవాత రోగితో, “నేను
చెబుతున్నాను; లేచి నీ మంచం తీసుకొని యింటికి
వెళ్ళు!” అని అన్నాడు.
[25]ఆ పక్షవాత రోగి వెంటనే అందరి ముందు లేచి
తానిదివరకు పడుకున్న మంచమును తీసుకొని దేవుణ్ణి
స్తుతిస్తూ యింటికి వెళ్ళిపోయాడు.

Translated by CLCI Bible College - Nidubrolu